# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 307, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 19- జనవరి - 2025


## బడ్జెట్‌లో అన్నదాత వాటా పెరుగుతుందా..?



న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. లక్షలాది మందికి ఈ రంగం జీవనోపాధిని అందిస్తోంది. అయితే వాతావరణ మార్పుల వల్ల పంటనష్టం పెరుగుతోంది. దాంతో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్న రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయం దిశగా ప్రభుత్వం కేటాయింపులు పెంచాలి. వీటితో వ్యవసాయ రంగంలో మిగతా 2లో..

### ఉచితంగా కరెంట్, మంచినీరు..
## కేజ్రీవాల్ వరాల జల్లు




ఢిల్లీ : మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధిస్తే.. అద్దె దారులకు ఉచిత కరెంట్, నీటిని అందిస్తామని ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. మిగతా 2లో..

### తెలంగాణలో భారీ పెట్టుబడులకు
## ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ


2

- రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ
- మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కుదిరిన ఒప్పందం
- హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్న రేవంత్ రెడ్డి

## ఏపీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్


2

- ఏపీతో కలిసి పని చేయడానికి సిద్ధమన్న ఎన్ఐఎస్‌జీ
- ఆర్టీజీఎస్‌లో ప్రభుత్వాధికారులతో ఎన్ఐఎస్‌జీ అధికారుల సమావేశం
- తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామని వెల్లడి

### నేడు దావోస్ పర్యటనకు
# ముఖ్యమంత్రి చంద్రబాబు...

- దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో 'బ్రాండ్ ఏపీ'కి ప్రమోషన్
- ప్రపంచ బిజినెస్ దిగ్గజాలతో సీఎం చంద్రబాబు సమావేశాలు
- కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానం

**పూర్తి షెడ్యూల్ ఇదిగో!**


2లో

అమరావతి: బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు నేడు (జనవరి 19) బయల్దేరి వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సీఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఏపీలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై

### వైఎస్సార్‌సీపీలో
## కీలక నియామకాలు



### అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా కరణం ధర్మశ్రీను

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీలో నూతన నియామకాలు జరిగాయి. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా కరణం ధర్మశ్రీను నియమించారు. చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియమితులయ్యారు. మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్తగా బూడి ముత్యాల నాయుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), గాజువాక నియోజకవర్గ సమన్వయకర్తగా తిప్పల దేవన్ రెడ్డి, పి.గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్తగా గన్నవరపు శ్రీనివాస రావు, కాగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరికూటి అశోక్ బాబును నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

## త్వరలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు: కిషన్‌రెడ్డి


2

- వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక
- పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం
- 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చాం

హైదరాబాద్:బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని, వారం రోజుల తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం(జనవరి18) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ మాట్లాడారు.' బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారు. మిగతా 2లో..

## రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు



2

- విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ఉద్దీపన ప్యాకేజి
- ఈ ప్యాకేజితో ఒరిగేదేమీ లేదన్న షర్మిల
- సెయిల్ లో విలీనం, సొంత గనులు కేటాయిస్తేనే నిజమైన పరిష్కారమని వెల్లడి

అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ఉద్దీపన ప్యాకేజి ప్రకటించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదని, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని

## నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

- చెత్త రవాణా వాహనం ప్రారంభించి స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్...
- పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన
- 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం


2లో

**అమరావతి,:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు

## తిరుమలలో ప్రత్యేక దర్శన టికెట్ల కోటా షెడ్యూల్ విడుదల


2

- 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల
- జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్లు
- జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

## మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

- పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేసిన సీఎం చంద్రబాబు
- వైఎస్సార్ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్


2లో

**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ వైఎస్సార్ జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేశారు. మైదుకూరులో రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్ చేశారు. జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం

### ఉండవల్లి చేరుకున్న అమిత్ షా...
## సీఎం చంద్రబాబు నివాసంలో విందు



- ఏపీ పర్యటనకు వచ్చిన అమిత్ షా
- స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్
- అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశం

అమరావతి: కేంద్ర హోం మంత్రి అమిత్ షా గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఉండవల్లి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు, అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు ఆతిథ్యమిస్తున్న ఈ విందు కార్యక్రమానికి కూటమి నేతలు కూడా హాజరు కానున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం భారీ ప్యాకేజి ప్రకటించిన మరుసటి రోజే అమిత్ షా రాష్ట్రంలో అడుగుపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

శుభోదయం
ఆదివారం - 19 - జనవరి - 2025

## 'అదే నాకు చివరి రోజు అవుతుందనుకున్నా'..

# ఆయన దయవల్లే బతికున్నాను

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని వదిలి భారత్‌కు వచ్చే ముందు తనని, తన చెల్లెలు షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. గతేడాది ఆగస్టు నెలలో ఉద్యోగ రిజర్వేషన్ల చిచ్చు కారణంగా అదుపు తప్పిన అల్లర్ల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కుప్పకూలింది. ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అవమానకర రీతిలో తన సోదరితో కలిసి దేశాన్ని వీడారు. అయితే, నాడు దేశాన్ని వీడే సమయంలో జరిగిన ఘటనను తాజాగా షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. తన బంగ్లాదేశ్ అవామీ లీగ్ పార్టీ ఫేస్‌బుక్ పేజీలో షేక్ హసీనా ఆడియో ప్రసంగాన్ని పోస్ట్ చేశారు. ఆ ఆడియో ప్రసంగంలో 'రెహానా,నేను కేవలం 20-25 నిమిషాల వ్యవధిలో మేం మరణం అంచునుంచి తప్పించుకున్నాము' అని ఆడియో ప్రసంగంలో తెలిపారు. ఆ ఆడియోలో తనను చంపేందుకు వివిధ సమయాల్లో కుట్రలు పన్నారని షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. అందుకు ఆగస్టు 21న జరిగిన హత్యల నుండి, కోటాలిపారాలో జరిగిన భారీ బాంబు నుండి బయటపడటమే నిదర్శనమన్నారు.అల్లాయే లేకపోతే నేను ఇలా మీ ముందు మాట్లాడం సాధ్యమయ్యేది కాదు. కుట్రదారులు నన్ను ఎలా చంపాలని ప్లాన్ చేశారో మీరే చూశారు. అయితే, నేనింకా సజీవంగా ఉన్నానంటే అల్లా దయే. నేను నా దేశంలో ఎందుకు లేకపోయానా? అని ఇప్పటికీ బాధపడుతున్నాను.కట్టుబట్టలతో బంగ్లాదేశ్‌ను వీడాను' అంటూ భావోద్వేగంగా కన్నీరు పెట్టుకున్నారు. షేక్ హసీనా పలు మార్లు హత్యహత్నం నుంచి తప్పించుకున్నారు. ఆగస్ట్ 21, 2004న బంగాబంధు అవెన్యూలో అప్పటి ప్రతిపక్ష నాయకురాలు షేక్ హసీనా నిర్వహించిన ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో గ్రనేడ్ దాడి జరిగింది. ఈ దాడిలో 24 మంది మరణించారు. షేక్ హసీనాతో పాటు 500 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పాటు పలు మార్లు హసీనాపై హత్యయత్నం జరగడంతో హసీనా భారీ మొత్తంలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు.

## ఉచితంగా కరెంట్, మంచినీరు.. కేజ్రీవాల్ వరాల జలు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'వివిధ కారణాల వల్ల ఉచిత విద్యుత్, నీటి పథకాల ప్రయోజనాలను అద్దెదారులు పొందలేకపోతున్నారు. అద్దెదారులు కూడా ఢిల్లీ నివాసితులేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలిస్తే ఈ ప్రయోజనాలు వారికి వర్తిస్తాయని ఆయన అన్నారు. మరోవైపు, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తొలి విడత మేనిఫెస్టోను విడుదల చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళా సమృద్ధి యోజన పేరుతో ఢిల్లీలో అర్హులైన మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు ఇచ్చే స్కీమ్‌ను అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి కేబినెట్ భేటీలోనే ఆమోదిస్తామని తెలిపారు. పేద మహిళలకు గ్యాస్ సిలిండర్‌పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తామన్నారు. వీటితో పాటు మరిన్ని కీలక హామీలిచ్చారు. ఈ సందర్భంగా జేపీనడ్డా మాట్లాడుతూ 'దేశ రాజకీయాల్లో సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చారు. గతంలో మేనిఫెస్టోలు ప్రకటించేవారు ఆ తర్వాత వాటిని ప్రకటించిన వాళ్లు కూడా మర్చిపోయారు. బీజేపీ 'సంకల్ప పాత్ర' పేరుతో మేనిఫెస్టోలను ప్రకటించడమే కాకుండా వాటిని నిజం చేసి చూపిస్తుంది. బీజేపీ చెప్పింది చేస్తుంది. చెప్పనిది కూడా చేసి చూపిస్తుంది. మోదీ గ్యారెంటీ..అమలయ్యే గ్యారంటీ.2014లో బీజేపీ ఐదు వందల హామిలిస్తే 499 హామీలు అమలు చేశాం.2019లో 235 హామీలిస్తే 225 అమలు చేశాం. మిగతా హామీలు అమలుచేసే ప్రయత్నంలో ఉన్నాయి.

బీజేపీ మేనిఫెస్టోలో కీలక హామీలివే.. హెూలీ, దీపావళి పండుగల సమయంలో అర్హులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్,గర్భిణీ స్త్రీల కోసం 21000 రూపాయల సాయం ,ఢిల్లీ బస్తీల్లో 5 రూపాయలకే భోజనం అందించేందుకు అటల్ క్యాంటీన్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించింది.

## ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవ రసాలకు అలంకారం

హైదరాబాద్: నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్‌అంటే ఒకవర్సిటీ అని,జాతికి ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్‌అంటే ఒకవర్సిటీ అని,జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఏపీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం

## ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయడానికి తాము ఎంతో ఆసక్తితో ఉన్నామని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ (ఎన్ఐఎస్‌జీ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్ అన్నారు. ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికితాము సుముఖంగా ఉన్నామన్నారు. శుక్రవారం సచివాలయంలోని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికితాము సుముఖంగా ఉన్నామన్నారు. శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లో ఎన్ఐఎస్‌జీ సంస్థ ప్రతినిధుల బృందం రాష్ట్ర ప్రభుత్వాధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాజీవ్ బన్సల్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ సంస్థ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న వివిధ కార్యకలాపాల గురించి వివరించారు. ఆయా రాష్ట్రాలకు వారి అవసరాలను బట్టి ఈ-గవర్నెన్స్, స్ట్రాటజీ ప్లానింగ్, డిజైనింగ్ తదితర రంగాల్లో సహకారం అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వస్తున్న సరికొత్త టెక్నాలజీలను ప్రభుత్వాలు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అవసరమైన సహకారం తాము అందిస్తామని చెప్పారు. తమది ఎలాంటి లాభాపేక్ష లేనటువంటి సంస్థని తెలిపారు. తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి తాము కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామన్నారు. గత రెండు దశాబ్దాలలో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. 30 వేల మందికి పైగా వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ కల్పించామని, 200లకుపైగా ప్రాజెక్టులను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ తమ సంస్థకు మొట్టమొదటి ప్రమోటర్‌గా పనిచేసిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మరింత దృఢమైన భాగస్వామ్యం ఏర్పరచుకుని ఏపీ ప్రభుత్వంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని, ఏపీ ప్రభుత్వానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందించాలని తమ సంస్థ ఎదురు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో కూడా కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికి తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్ఐఎస్‌జీతో కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు తమ కార్యకలాపాలు అమలు చేసే సందర్భంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అవసరమని, ఆ దిశగా ఈ సంస్థ సహకారం అందించాలని కోరారు. పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే డీప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాలపై చాలా చురుగ్గా పనిచేస్తోందని, ఈ దిశగా ఎన్ఐఎస్టీ సహకారం కూడా తీసుకుంటామన్నారు. ఐటీ కార్యదర్శి ఎన్ యువరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో అమరావతిలో కూడా ఎన్ఐఎస్టీ ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే సముచితంగా ఉంటుందని సూచించగా దానికి ఆ సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తొలుత ఎన్ఐఎస్టీ ప్రతినిధుల బృందానికి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేశ్ కుమార్ స్వాగతం పలికారు.

## తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

హైదరాబాద్: తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఎస్?టీటీ ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు ముచ్చర్లలోని మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్నారు. ఎస్‌టీటీ డేటా సెంటర్ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.

## రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చినంత

## మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు

ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని గౌరవించినట్టు కాదని సూటిగా విమర్శించారు. ఆ ప్యాకేజితో ఒరిగేదేమీ లేదని, ప్లాంట్ ఆర్థిక కష్టాలు గట్టెక్కలేదని పేర్కొన్నారు. ఇది తాత్కాలిక ఉపశమనం తప్ప, శాశ్వత పరిష్కారం ఎంతమాత్రం కాదని షర్మిల స్పష్టం చేశారు. "విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్ లో విలీనం చేయడమే శాశ్వత పరిష్కారం. విశాఖ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడమే అసలైన పరిష్కారం. ప్లాంట్ సామర్థ్యాన్ని 20 మిలియన్ టన్నులకు విస్తరించినప్పుడే ఉక్కు సంకల్పం నెరవేరినట్టు లెక్క. ఇవేమీ పట్టించుకోకుండా రెండేళ్లలో విశాఖ ఉక్కును నెంబర్ వన్ గా నిలబెడతామనడం ఆంధ్రుల చెవుల్లో కేంద్రం మరోసారి పూలు పెట్టినట్టుగానే భావించాలి" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

మొదటి పేజి తరువాయి

# నేడు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు...



ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బీపీసీఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనను వేదికగా చేసుకోనున్నారు.

నేడు రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు సీఎం బృందం

ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి బయల్దేరి తన బృందంతో జ్యూరిచ్ కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్ లో ఉన్న ఇండియన్ అంబాసిడర్ తో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హెూటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హెూటల్ హయట్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. 'మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పోరా' పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఏపీని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్ లో సీఎం పాల్గొంటారు. తరువాత అర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హెూటల్ కు చేరుకుంటారు. రెండవ రోజు సీఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకాకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్ లతో రెండో రోజు సమావేశం అవుతారు. యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఎనర్జీ ట్రాన్సిషన్: వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్' అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం 'ది నెక్ట్స్ వేవ్ పయనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమారో' అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఏపీ పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు వ్యాపార దిగ్గజాలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగో రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్ తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సీఎం చంద్రబాబుతో పాటు పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఈడీబీ అధికారులు కూడా దావోస్ వెళుతున్నారు. నాలుగు రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్ధరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# బడ్జెట్‌లో అన్నదాత వాటా పెరుగుతుందా..?

మొదటి పేజి తరువాయి



ఈ నేపథ్యంలో ఈసారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయం దిశగా ప్రభుత్వం కేటాయింపులు పెంచాలి. వీటితో వ్యవసాయ రంగంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించవచ్చు. అధిక విలువలు కలిగిన పంటల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగేలా ప్రోత్సాహకాలు అందించవచ్చు. అన్నదాతలకు అనుకూలంగా ఉన్న సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు డిజిటల్ ఇంటిగ్రేషన్‌ను ప్రవేశపెట్టవచ్చు.

స్థితిస్థాపక వ్యవసాయం

వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయంలో కరవు, వరదలు, వడగాలులు వంటి తీవ్రమైన పరిస్థితులను తట్టుకునేలా కొత్త పద్ధతులపై ప్రభుత్వం రైతులను ప్రోత్సహించాలి. కరవును తట్టుకునే విత్తనాలు, సమర్థవంతమైన నీటి యాజమాన్య వ్యవస్థలు, భూసార పరిరక్షణ పద్ధతుల వాడకంపై అవగాహన అందించాలి. పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు భూసారాన్ని పెంచడంతో పాటు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తాయి. సబ్సిడీలు, సాంకేతిక మద్దతును అందించడం ద్వారా ప్రభుత్వం స్థిరమైన పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సహించాలి.

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు నమ్ముతున్నారు. ప్రైవేటు సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి ప్రభుత్వం మరింత సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ఉదాహరణకు, పీపీపీల సాయంతో అధునాతన వ్యవసాయ సాంకేతికతలు సృష్టించి వ్యవసాయ పరికరాలు, అధిక నాణ్యత విత్తనాల అభివృద్ధి, వాటి వ్యాప్తిని సులభతరం చేసేలా చూడాలి. ప్రైవేట్ కంపెనీలు కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు, రవాణా నెట్‌వర్క్‌లు వంటి గ్రామీణ మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టేలా ప్రభుత్వం సహకారం అందించాలి. ఈ విధానాలు వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని, లాభదాయకతను పెంచుతాయి.

అధిక విలువ కలిగిన పంటలు

వ్యవసాయ ఆదాయాన్ని మరింత వైవిధ్యంగా మార్చడానికి పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలు వంటి అధిక విలువ కలిగిన పంటలపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టాలి. సాంప్రదాయ ప్రధాన పంటలతో పోలిస్తే ఈ పంటలకు తక్కువ నీరు, భూమి అవసరం అవుతుంది. దాంతోపాటు అధిక రాబడిని పొందే వీలుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఈ పంటల సాగు పెంచేందుకు రైతులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, శిక్షణ అందించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే పంట రకాలపై పరిశోధనలు జరగాలి.

డిజిటల్ ఇంటిగ్రేషన్

డిజిటల్ ఇంటిగ్రేషన్ వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పడుతుంది. డిజిటల్ సాధనాల ద్వారా ప్రభుత్వం రైతులకు రియల్ టైమ్ సమాచారాన్ని అందించే వీలుంది. ఉదాహరణకు, మొబైల్ యాప్‌ల ద్వారా వాతావరణ సూచనలు, తెగుళ్ల నియంత్రణ సలహాలు, మార్కెట్ ధరలను అందించవచ్చు. రైతులు ఈ సమాచారంతో అనువైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇవి సహాయపడుతాయి. ఇప్పటికీ చాలామంది రైతులు సాంకేతికతకు దూరంగా ఉన్నారు. దీనిపై ప్రభుత్వం ?ప్రజల్లో అవగాహన పెంచాలి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల్లో రైతులను నేరుగా వినియోగదారులతో అనుసంధానించే అవకాశం ఉంటుంది. దళారులను తొలగించి రైతులకు మద్దతుగా నిలవాలి.

# నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

మొదటి పేజి తరువాయి



చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసనసభ్యుడు దూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక, పవన్ కళ్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్ కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

## మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

మొదటి పేజి తరువాయి

జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా నాడు ఎన్టీఆర్ కాపాడారని తెలిపారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరితో రాయలసీమ రతనాల సీమ కావాలని పునాది వేశారని వివరించారు. రాయలసీమలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ కోసం 90 శాతం రాయితీ ఇచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో ఆ సబ్సిడీని ఎత్తివేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో తాము మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. కడపలో ఒకప్పుడు ముఠా కక్షలు ఉండేవని, ముఠాలను పూర్తిగా అణచివేసిన పార్టీ టీడీపీ అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిదని తెలిపారు. పోలవరం దిగువన వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంకా రూ.85 వేల కోట్లు కావాలని, పోలవరం పూర్తి చేయడమే తన కల అని వెల్లడించారు. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు వస్తే... రాయలసీమ నుంచి రతనాల సీమగా మారుతుందని వివరించారు. తాను రాయలసీమలోనే పుట్టానని, రాయలసీమ రుణం తీర్చుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు, బనకచర్లకు నీళ్లు తీసుకురావడమే తన జీవితాశయం అని స్పష్టం చేశారు. రాజోలిబండ ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేస్తామని, 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. ఒకప్పుడు ఐటీ అంటే హేళన చేశారని, కానీ ఇప్పుడు తాము వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా తీసుకువస్తున్నామని అన్నారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారని, రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామని, రాష్ట్రంలో రోడ్లను బాగుచేస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పరంగా ఒక కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని చంద్రబాబు సగర్వంగా చెప్పారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని, సభ్యత్వం తీసుకున్న వాళ్లు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

## త్వరలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు: కిషన్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారు. వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయింది.బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరు చెప్పలేరు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయి.జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోంది.600 మండల కమిటీలు పూర్తి చేస్తాం..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చాం. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదు..బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి మూడు వాయిదాల నిధులు రాలేదంటే అందుకు కారణం స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడమే.రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా ? ఉచితాలు వద్దు అని బీజేపీ ఎక్కడా చెప్పలేదు. రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలు అమలు చేయాలి. కేంద్రానికి వచ్చే ఆర్థిక వనరులను బేరీజు వేసుకొని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.హైదరాబాద్‌లో ఏడు నెలలుగా వీధి దీపాలు కాలిపోతే నిధుల కొరత ఏర్పడింది. పునర్విభజన చట్టం ప్రకారం ఏపీకి నిధులు కేటాయించాం. తెలంగాణలో మద్యంపై వచ్చిన డబ్బులు కూడా డైవర్ట్ చేశారు.హైడ్రా కొత్తది కాదు..గతంలో ఉన్నదానిని పేరు మార్చారు.మూసీ సుందరీకరణకు నిబంధనల మేరకు కేంద్రం నిధులు ఖచ్చితంగా ఇస్తాం'అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## తిరుమలలో ప్రత్యేక దర్శన టికెట్ల కోటా షెడ్యూల్ విడుదల

తిరుమల : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఏప్రిల్ నెల కోటాను టీటీడీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం జనవరి 18 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ టికెట్లు పొందిన భక్తులు జనవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో ఈ టికెట్లు పొందిన భక్తులు జనవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని వివరించారు.

21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు , ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల ఆర్జిత సేవా టికెట్లను జనవరి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని వివరించారు.

జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్లు

ఏప్రిల్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్ల కోటాను జనవరి 23న ఉదయం 10 గంటలకు , వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు మార్చి నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జనవరి 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందని తెలిపారు.

జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ఏప్రిల్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జనవరి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందని, తిరుమల, తిరుపతిలలో ఏప్రిల్ నెల గదుల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని వివరించారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు కోరారు.

## కాలుష్యం తగ్గించేందుకు

## ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి



అమరావతి,: రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో నిన్న పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 1200 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికల్ పార్కు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సీఈఓ విశ్వప్రసాద్ పవన్ కళ్యాణ్‌కు వివరించారు. వాహన తయారీ, ఆర్ అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయని చెప్పారు. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈవీ పార్కు అని తెలిపారు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయిగా అభివర్ణించారు. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి వచ్చే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.

## స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ లో ప్రజలు భాగస్వాములు కావాలి : ఎంపీ బీకే పిలుపు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్): మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా చేసుకుందామని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పెను కొండ నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి పాల్గొన్నారు.పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరక చేతబట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకుందామని రోడ్డుపైన అనవసరంగా చెత్త వేసి మన ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకోవడం మంచిది కాదు అన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ఊరువాడ శుభ్రంగా ఉంచుకోవాలని అందరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని తెలిపారు, స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి సాధారణ టీ కొట్టులో టీ తాగి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,మున్సిపల్ మేనేజర్ ,సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సాధిక, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ కుమార్ , మెప్మా ఆర్పి లో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, కొత్తపల్లి నరసింహులు, పట్టణ టిడిపి నాయకులు రవిశంకర్ , గాయత్రి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని పెనుకొండ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పెనుకొండ పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీసు నందు స్వచ్ఛ ఆంధ్ర దివస్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ ఆఫీసు నందు పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డు ప్రక్కల ఉన్న చెత్త,ముళ్ళ కంపలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాసురెడ్డి మాట్లాడుతూ మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆఫీస్ పరిసరాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మొక్కలను పెంచి ఆరోగ్యవంతులుగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డివిజనల్ రేంజ్ ఆఫీసర్ శివరాం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుళ్లాయప్ప, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియల కార్యక్రమం



యాడికి జనవరి 18 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండలంలోని నారాయణస్వామి కాలనీలో నివసిస్తున్న ఉక్కిసల నారాయణమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఒక కొడుకు మాత్రమే ఉండడం అంత్యక్రియల కార్యక్రమం చేయడానికి బంధువులెవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేదుకాపుర ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటి వద్దకు వెళ్లి ఉక్కిసల నారాయణమ్మ అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. పిలిచిన వెంటనే ఆత్మ బంధువుల లాగా వచ్చి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేసినందుకు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు మరియు వేదుకాపుర ఫౌండేషన్ సభ్యులకు నారాయణమ్మ కొడుకు ఉక్కిసల రాజేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు..ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాకరే శంకరప్ప, టీ. లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది..

## మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో రాయల చెరువులో స్వచ్ఛత సేవ-స్వచ్ఛ దివస్ నిర్వహణ



యాడికి జనవరి 18 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య తెలియజేశారు. రాయల చెరువు గ్రామంలో స్వచ్ఛత సేవ-స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొకసారి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పిలుపునిచ్చారు. 12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు.అలాగే ఫిబ్రవరి నెలలో మూడవ శనివారం నాడు సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్



లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ మరియు కమ్యూనిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మనందరి సమష్టి కృషితో స్వచ్ఛ అంధ్ర కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ అంధ్ర లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యలు కోసం కృషి చేస్తానని ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని వేలూరు రంగయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాలనాయుడు, రాఘవ ,రాజేష్, నెట్టికంటయ్య ,శ్రీనివాసులు, రమేష్, సర్వ రెడ్డి మల్లికార్జున మరియు ఆసుపత్రి సిబ్బంది, సచివాలయం సిబ్బంది ,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి మరువని నాయకుడు నందమూరి తారకరామారావు




యాడికి జనవరి 18 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : తెలుగుజాతి మరువని నాయకుడుబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అలాగే తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మెయిన్ బజార్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళు




లర్పించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో తెదేపా నాయకులు,కార్యకర్తలు అనుక్షణం పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది ఎన్టీఆర్ అన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో ఈసారి చరిత్ర సృష్టించాలని తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి ఒక రికార్డు సాధించి పెట్టాలని లక్ష్యంగా ఎంచుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రణాళికాబద్ధంగా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారని ఫలితంగా దేశ చరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ కి లేని విధంగా కోటి కి పైగా సభ్యత్వాలు చేపట్టి ఎన్టీఆర్ వర్ధంతి నాటికి కోటి సభ్యత్వాలను నివాళిగా అందించారన్నారు. తెదేపా కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నారా లోకేష్ కోటి మందికి ఒకేసారి బీమా పాలసీ చేపట్టారని అన్నారు. 29 ఏళ్లు గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్లఎదుట మెదులుతున్నాయని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు ఎన్టీఆర్‌ను తెలుగుజాతీ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి



వెంకటగిరి, నియోజకవర్గ ఇంచార్జ్ విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డి.వడ్డీపల్లి డక్కిలి మండలం నందమూరి తారక రామారావు వర్ధంతిసందర్భంగా ఘన నివాళులు.. ఢిల్లీని గజగజ లాడించడమే కాకుండా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు ఎన్టీఆర్. సంక్షేమానికి సరికొత్త అర్ధాన్ని తీసుకొచ్చారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులు అని చెప్పిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు గారు. రూ 2 లకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్, స్త్రీలకు ఆస్తి హక్కు లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్ అని డి.వడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేపమాన.యువరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమాను వెంకటపతి ఎం శివరాజు బి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## నేడే నల్లగుండ్ల కు ఎమ్మెల్యే కేఈ. శ్యాం కుమార్ రాక...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని నల్లగుండ్ల గ్రామం లో రూ 8 లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారం ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ఆదివారం నల్ల గుండ్ల గ్రామానికి వస్తున్నట్లు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కూశినేని శేఖర్ స్థానిక టిడిపి నాయకుడు కుసినేని రవి తెలిపారు. తమ గ్రామ ఆరాధ్య దైవమైన హజరత్ సయ్యద్ మునీర్ భాష ( మునుస్వామి) పేరు మీద రూ 8 లక్షల తో తాను గ్రామ ముఖ ద్వారమును నిర్మించడం జరిగిందన్నారు. అందువల్ల ఈ ముఖద్వారాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభిస్తారని, అనంతరం గ్రామంలో జరిగే ఉరుసు కార్యక్రమంలో పాల్గొని మునిస్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని ఆయన తెలిపారు. అందువల్ల మునుస్వామి భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే పగిడిరాయి, జి. ఎర్రగుడి గ్రామాలలో శనివారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ బిసి వెంకటస్వామి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దబ్బల కృష్ణ మాదిగ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బాల్ బాషా, టిడిపి నాయకులు నక్కల రమేష్, గుండుమయ్య, నారాయణ గౌడ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రాము లు



పూలమాలలు వేసి వేడుకలు ప్రారంభించారు. టిడిపి నాయకుడు మిద్దె వెంకటేష్ యాదవ్ తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ,మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, లు మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలములోనే ముఖ్యమంత్రి అయి రాష్ట్రంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను రాజకీయంగా పైకి తీసుకువచ్చి ,స్థానిక సంస్థ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించి, రెండు రూపాయలకే కిలోమీ పథకాన్ని ప్రవేశపెట్టిన హానుభావుడని వారు అన్నారు. పలువురు రక్తదానం చేయడం వల్ల సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదంలో గాయపడిన వారికి, తల సేమియా వ్యాధి పిల్లలకు, రక్త హీనతతో బాధపడుతున్న చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, నాయకులు అమీనాబాద్ వెంకటరెడ్డి, మధుబాబు చౌదరి, డీలర్ తిమ్మప్ప ,మారెళ్ళ వెంకటరాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరాచకాన్ని సహించను.. అభివృద్ధికి అడ్డొస్తే తాటతీస్తా : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మండల రిపోర్టర్ - (శుభోదయం న్యూస్) : అభివృద్ధికి చిరునామా టీడీపీ అయితే అరాచకానికి చిహ్నమైన వైసీపీ తన వికృత శ్రేష్టల ద్వారా కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే చర్యలను తిప్పికొడతామని, ఎక్కడైనా వారి అరాచకాన్ని సహించే ప్రశ్నే లేదని, అభివృద్ధికి అడ్డొచ్చే వాళ్ళ తాట తీసేందుకు వెనుకాడబోనని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హెచ్చరించారు. శనివారం రెంటచింతల విచ్చేసిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి 167 ఏడి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన గోలివాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో కంభంపాడు బ్రిడ్జి వాడుకలోకి రాగా, రూ.18 కోట్ల నిర్మాణంతో చేపట్టిన గోలివాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు తుదిదశకు చేరుకుని ఈనెల 28 నుంచి రాకపోకలు ప్రారంభం కానున్నాయన్నారు. అలాగే గోలివాగు నీరు వృథా కాకుండా 2000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. సమీపంలోని బుగ్గవాగు రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 5 టీఎంసీ లకు పెంచి 3300 ఎకరాలకు సాగు విస్తీర్ణం చేసే ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. రహదారుల అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి, వైకాపా నేతలు చేసే కుటిల చర్యలను గమనించి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పరిశీలనలో ఎమ్మెల్యే వెంట పాల్వాయి సర్పంచ్ మందలపు విజయలక్ష్మి, హనిమిరెడ్డి, బోడపాటి రామకృష్ణ, పోట్ల సతీష్, మారాజు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## తెలుగుజాతి కీర్తి శిఖరం 'ఎన్టీఆర్' : ఎమ్మెల్యే జూలకంటి



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : జాతి గర్వించదగిన వ్యక్తి దివంగత నేత నందమూరి తారక రామారావు అని, ఆయన సమాజానికి చేసిన సేవలు అజరామరం అని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా రెంటచింతలలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ రంగాల్లో ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరిస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. మహానటుడిగా, ప్రజా నాయకుడిగా తన జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శక పురుషుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి తెలుగుజాతి కీర్తి శిఖరంగా ఎదిగిన ఎన్టీఆర్ తెలుగుజాతి హృదయాలలో నిత్యచిరస్మరణీయులన్నారు. సినీ



నటుడుగా రాణించి, తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చిన మహోన్నత నేతల్లో ఒకరైన ఎన్టీఆర్, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో స్థానం పదిలపరుచుకున్నారన్నారు. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యం పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్ కుమార్, మామిడి రవి తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు. తుమ్మకోటలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు వెంకట రామారావు, పోట్ల సైదారావు, మద్దినేని శ్రీను, రాంబాబు, పఠాన్ సైసా వలి, పొట్టి పోగు జాన్, కర్ర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



(శుభోదయం న్యూస్) : నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారితో పాటు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, జడ్పిటిసి జంగా కోటయ్య, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జనసేన జిల్లా నాయకులు దూదేకుల ఖాసీంశైదా, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, టిఎన్టియుసి కార్యవర్గ పట్టణ అధ్యక్షులు యరగాని వెంకట్ లడ్డు, ప్రధాన కార్యదర్శి నలబోతు గాలయ్య, ఉపాధ్యక్షులు జనతా గ్యారేజ్ సైదా, జిల్లా టిఎన్టియుసి నాయకులు వట్టిగుంట వీర రాఘవులు, జిల్లా బీసీ నాయకులు యడవల్లి కొండలు, మీడియా కోఆర్డినేటర్ షేక్ మున్నా, సీఎం షేక్ సుభాని, షేక్ సైదా, యరగాని హనుమంతరావు, దాసరి నాగరాజు గౌడ్, సైదా, మల్ల వెంకట్, కంభం పాటి సూర్య, షేక్ జాన్ సైద, నాగరాజు, షేక్ బుజ్జి, త్రినాథ్ నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి




విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్..(శుభోదయం న్యూస్): ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో ఈరోజు ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మన విజయనగరం నందు ఈరోజు ఉదయం విజయనగరం కోట జంక్షన్




వద్ద జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో ప్రారంభించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో ఎంపీ గారితో పాటు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి అతిధి విజయలక్ష్మి గజపతి రాజు ,ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు చైర్మన్ , జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అలాగే మిగిలిన కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలలో దూసుకుపోతున్న రాష్ట్రం - లోక్ సత్తా!



విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన, శ్రీనివాస్, (శుభోదయం న్యూస్):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మద్యం అమ్మకాలలో గణనీయమైన ప్రగతిని కనబరుస్తూ దూసుకుపోతుందని అందుకు ఉదాహరణగా మొన్న సంక్రాంతి పండగ సందర్భంగా జరిగిన మద్యం విక్రయాలే నిదర్శనం అని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు తగ్గించడం, నాణ్యమైన మద్యం అందించడం, ఈ సారి సంక్రాంతికి కోడి పందేల బరులు పెరగడం మొదలైన కారణాల వలన రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీ స్థాయిలో పెరిగాయి. సాధారణంగా మనం గమనిస్తే నూతన సంవత్సర వేడుకలలో అత్యధిక స్థాయిలో అమ్మకాలు జరిగేవి. అయితే ఈ సారి నూతన సంవత్సర వేడుకలలో కంటే ఎన్నడూ లేని విధంగా సంక్రాంతి పండుగకు కూడా రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. మూడు రోజుల్లో సగటున రోజుకు 133 కోట్ల విక్రయాలు జరిగాయి. గతంలో ఎన్నడూ సంక్రాంతికి ఈ స్థాయిలో మద్యం అమ్మకాలు జరగలేదని ఎక్సైజ్ వర్గాలు చెప్పడం గమనార్హం. ఇంకా పూర్తి వివరాలు గమనిస్తే..సంక్రాంతి పండుగ మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 400 కోట్ల రూపాయల మద్యం అమ్ముడైంది. సంక్రాంతి, కనుమ రెండు రోజుల్లో రోజుకు 150 కోట్ల చొప్పున మద్యం అమ్మినట్టు అంచనా. సాధారణంగా రాష్ట్రంలో రోజుకు 80 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతాయి. కానీ పండగ మూడు రోజుల్లో అదనంగా 160 కోట్లు అమ్ముడైంది. ఈ నెల 10 వ తేదీ నుండి 15 వ తేదీ వరకూ చూస్తే 6,99,464 కేసుల లిక్కర్, 2,29,878 కేసుల బీరు అమ్ముడైంది. ఆరు రోజుల్లో లిక్కర్ కేసులు సగటు కంటే లక్ష కేసులు, బీరు కూడా దాదాపు 30 వేల కేసులు పెరిగాయి. 99 రూపాయలకే నాణ్యమైన మద్యం ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో లిక్కర్ 23 శాతం, బీరు 38 శాతం అమ్మకాలు పెరిగాయి. సంక్రాంతికి తెచ్చుకున్న సరుకు దాదాపుగా ఖాళీ అయిపోవడంతో షాపుల యజమానులు గురువారం నాడు భారీగా మద్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. దీనిని బట్టి మన ప్రభుత్వానికి సామాన్య ప్రజల కంటే మందు బాబులపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని దామోదర రావు అన్నారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలి. అలాగే యువతకు ఉపాధి ఇవ్వాలి. అవి మానేసి మేము హామీ ఇచ్చాం కదా అని ఇలా మద్యం ధరలు తగ్గించి అమ్మకాలు పెంచడం వలన చిన్న వయసులోనే యువత మద్యానికి బానిసలుగా మారి సమాజంలో అసాంఘిక శక్తులుగా ఎదుగుతున్నారు. ఇది మంచి పరిణామం కాదు. దీని వలన భవిష్యత్తు తరాలు నష్టపోతాయి. విజ్ఞులు ఒక్క సారి ఆలోచించండి మనకి తక్కువ ధరకు మద్యం కావాలా? లేక తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందించే ఏర్పాటు కావాలా? మనకు ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి కావాలా? ఆలోచించమని నా మనవి.

## బొబ్బిలి కోటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి కార్యక్రమాన్ని బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించారు. బొబ్బిలి దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేశారు..అనంతరం బొబ్బిలి కోటలో గల దర్బార్ మహల్ లో శ్రీ తెంటు లక్ష్మ నాయుడు రక్తదాన శిబిరం



ప్రారంభించారు.బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారు, బొబ్బిలి బ్లడ్ సెంటర్ వారు మరియు విజయనగరానికి చెందిన ఎన్వీయన్ బ్లడ్ బ్యాంక్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు.. ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) పిలుపుమేరకు పెద్దయెత్తున పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొని 103 యూనిట్ల రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు మరియు 8వ వార్డు కౌన్సిలర్ రాంబర్కి శరత్ , రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రౌతు రామ్మూర్తి నాయుడు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ , బొబ్బిలి పట్టణం టీడీపీ ఫ్లోర్ లీడర్ మరియు 6వ వార్డు కౌన్సిలర్ గెంబలి శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాస్, టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..!!

## బోగోలుకురానున్నరోజులలో మహర్దశ పట్టనుంది...

### - కావలి శాసనసభ్యులుదగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుకురానున్నరోజులలోమహర్దశపట్టనుందని , అందరిచూపుబిట్రగుంట వైపుఉండేలాచేస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. బోగోలుపంచాయతీ కుమ్మరివీధిలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారంరాత్రి నిర్వహించినకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేకుయువత ఘన స్వాగతంపలికారు.



ముగ్గులపోటీలు, వంటలపోటీల్లోవిజేతలకుఆయన బహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ బోగోలు, విశ్వనాధరావుపేట అనుసంధానంఅయ్యేలా రైల్వేఓవర్ బ్రిడ్జినిర్మిస్తామనితెలిపారు. కుమ్మరివీధి గేట్ ను అండర్ పాస్ గా ప్రారంభించనున్నామనిఅన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, నెల్లూరుఎంపీ వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి, టీడీపీజాతీయప్రధానకార్యదర్శి బీద రవిచంద్రసహకారంతో రైల్వేఅనుబంధ పరిశ్రమలుతీసుకొస్తాననితెలిపారు. కేంద్రీయవిశ్వవిద్యాలయంబోగోలులో ఏర్పాటుచేయడానికిసన్నాహాలు చేస్తున్నామని, బోగోలులోత్వరలో ప్రభుత్వహాస్పిటల్ నిర్మాణంకూడా చేపట్టనున్నామనిఅన్నారు. హిందూ స్మశానంనుఅభివృద్ధిచేస్తానని,బోగోలు చెరువులోగుండాచెంచులక్ష్మిపురం వెళ్ళడానికి బ్రిడ్జిఏర్పాటుచేస్తానని తెలిపారు. పై కార్యక్రమంలోబోగోలు మండలఅధ్యక్షులుమాలేపాటి నాగేశ్వరరావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, చిలకపాటి వెంకటేశ్వర్లు, సుధీర్, స్థానిక నాయకులుబోగిరిప్రభాకర్,మాకా, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ ఆశయసాధనకుకృషి చేస్తాను

### - రాష్ట్రాన్ని ప్రగతిపథంలో చంద్రబాబునడిపిస్తున్నారు

### - రక్తదానశిబిరంప్రారంభించి రక్తదానంచేసినకావలి శాసనసభ్యులు



కావలి: (శుభోదయం న్యూస్) : ఎన్టీఆర్ సేవలుఎనలేనివని, వారి ఆశయసాధనకుకావలి తెలుగుదేశంపార్టీకృషిచేస్తుందని కావలిశాసనసభ్యులుదగుమాటి వెంకటక్రిష్ణారెడ్డితెలిపారు. తెలుగుదేశంపార్టీవ్యవస్థాపకులు, మాజీముఖ్యమంత్రి, తెలుగు ప్రజలఆరాధ్య దైవంనందమూరి తారకరామారావు 29వవర్ధంతి కార్యక్రమంకావలిశాసనసభ్యులు దగుమాటివెంకటక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలిపట్టణంలో శనివారంఘనంగానిర్వహించారు. కావలిపట్టణంలోనితహసీల్దార్ కార్యాలయంఎదుటగలఎన్టీఆర్ విగ్రహానికిమరియువైకుంఠపురం లోనిఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులు అర్పించారు. భారీరక్తదానశిబిరం ఏర్పాటుచేసి, ఎమ్మెల్యేస్వయంగా రక్తదానంచేసి అందరినీరక్తదానం చేసేలాప్రేరేపించారు. ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి వంశాభిమానులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగాతరలివచ్చి రక్తదానంచేశారు. అనంతరం అన్నదానకార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజునతానురక్తదానంచేయడం చాలాఆనందంగాఉందన్నారు. స్వచ్ఛందంగారక్తదానం చేయుటకు వచ్చినప్రతిఒక్కరికీఅభినందనలు తెలిపాడు. పేదలఅభ్యున్నతికి కృషిచేసి, తెలుగువారి ఆత్మగౌరవంనిలబెట్టినదేవుడు ఎన్టీఆర్ అనిఅన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధనలోరాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడురాష్ట్రాన్నిప్రగతిపథంలో ముందుకునడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు



సహకారంతో, టీఆర్ స్ఫూర్తితో కావలినియోజకవర్గాన్నిఅభివృద్ధి చేస్తాననితెలిపారు. పై కార్యక్రమంలో టీడీపీకావలిపట్టణ అధ్యక్షులు గుత్తికొండకిషోర్, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టీడీపీ, బీజేపీ, జనసేననాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## పోటా పోటీగా యర్రగొండపాలెం లో ఎన్టీఆర్ వర్ధం



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం టీడీపీలో వర్గవిభేదాలు ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా మరోసారి బయపడి భగ్గుమంటు తారాస్థాయికి చేరుకున్నాయి.... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెంలో టీడీపీ నాయకులు పోటాపోటీ ఇరువర్గాలు కార్యక్రమాలు నిర్వహించారు.... యర్రగొండపాలెం నియోజకవర్గంలో రెండువర్గాల టీడీపీ నాయకులు విడిపోయి పోటాపోటీగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు..యర్రగొండపాలెంలో మొదటగా తన వర్గంతో ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు నిర్వహించారు ,..అనంతరం మరోగ్రూపుకు చెందిన టీడీపీ నేత డాక్టర్ మన్నే రవీంద్ర తన వర్గం తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.. ఇప్పటికే ఒకరిమిద ఒకరు అధిష్టానానికి పిర్యాదు చేసుకోవాడం జరిగింది , , దింతో ఇంచార్జి ఏరీక్షన్ బాబు,డాక్టర్ మన్నే రవీంద్ర వర్గాలు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మరోమారు బహిరంగంగా రెండు వర్గాలుగా విడిపోయి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.. .ఇప్పటికే ఎరిక్షన్ బాబు పార్టీ కోసం పనిచేసిన తమను పట్టించుకోకుండా దూరం పెడుతున్నాడని,అదేవిధంగా కేసులు పెట్టి వేదిస్తున్నాడని రవీంద్ర వర్గం టిడిపి అధిష్టానానికి అనేక మార్లు ఫిర్యాదులు చేసుకున్నవిషయం విధితమే ....

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కనిగిరి మునిసిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలని శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలని కేవలం పారిశుధ్య కార్మికులకు మాత్రమే బాధ్యత ఉంది అనుకోవద్దని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత' అని అన్నారు.కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్ని విధాలా సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ కనిగిరి గా తీర్చిదిద్దుకుందామని అన్నారు.ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైనది.జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు,మెప్మా సి ఎం ఎం రఘు,మెప్మా సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పుర ప్రజలు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి, కమ్మవారిపాలెం లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పామూరు మండలం కొత్తపల్లి, కమ్మవారిపాలెం లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా పలువు టిడిపి నాయకులు మాట్లాడుతూ



పాలనలో నూతన ఒరవడిని తీసుకొచ్చి ఆంధ్ర ప్రదేశ్ కు, దేశానికి ఆదర్శంగా నిలిచిన నందమూరి తారకరామారావు ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు. అనంతరం గ్రామస్తులకు స్వీట్స్ ,కూల్డ్రింక్స్ పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను - ఇంచార్జి దద్దాల



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులై నేటికీ ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా, జడ్పీటీసీగా ఉన్నా నన్ను నీకు అండగా నేనున్నానని ప్రోత్సహించి తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఇచ్చిన జన హృదయ నేత, నిరుపేదల పెన్నిధి పార్టీ అధినేత జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు..జగనన్న పట్టుదల,ధైర్యం, సాహసం,పోరాట పటిమ నాకు ఆదర్శం,స్ఫూర్తి అని అన్నారు.పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి కూటమి ప్రభుత్వం తప్పిదాలను ఎండకట్టి , ఎన్నికల హామీల అమలుకై పోరాడుతామన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్న, పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకటనాగేశ్వరావు, జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ , రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరిని కలుపుకొని పోతూ,కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా నిలబడి గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు..రాబోయే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు..మరోసారి మన ప్రియతమ నాయకుడు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేంతవరకు శక్తికి మించి కృషి చేస్తానని అహర్నిశలు శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కమ్మ సంఘం తరపున నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): కాకతీయ కమ్మ సేవా సంఘం అధ్యక్షులు అయినటువంటి కూచపూడి కోటయ్య గారి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు గారి విగ్రహంకు పూలమాలలు వేసి రామారావు గారి 29వ వర్ధంతి జరిపితిరి ఈ వర్ధంతికి కాకతీయ కమ్మ సేవా సమితి కమిటీ అధ్యక్షులు వర్ధంతిలో పాల్గొంటురి.

# పెద్ద దోర్నాల ప్రభుత్వఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశపరీక్షలు









దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం విద్యార్థినీ విద్యార్థులు 312 హాజరు కావలసి ఉండగా 179 మంది విద్యార్థులు విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. 133 మంది పరీక్షకు హాజరు కాలేదని జవహర్ నవోదయ విద్యాలయం పరీక్షల నిర్వహణ చీఫ్ ఝాన్సీ లక్ష్మీబాయి తెలియజేశారు. ఈ పరీక్షల నిర్వహణలో జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది భారతి అబ్జర్వర్ గా వ్యవహరించగా మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల తీరును పర్యవేక్షించారు.

# భూముల రీ సర్వేలో సమస్యలను పరిష్కరించుకోవాలి : సింగరాయకొండ తహసీల్దార్




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు గ్రామంలోని భూముల రీ సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 40 రోజులు పాటు గ్రామంలోని భూములపై రీ సర్వే నిర్వహించబడుతుందన్నారు. రీ సర్వే నిర్వహించే ముందుగా ఆ సర్వే నంబర్లోని రైతులకు తెలియజేస్తామని తెలిపారు. రైతులందరూ అందుబాటులో ఉండి భూములపై ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. రీ సర్వే నిర్వహించే సర్వే నంబర్లలోని రైతులు తమ హక్కు పత్రాలను అధికారులకు సమర్పించాలన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు సన్నె బోయిన మాలకొండయ్య మాట్లాడుతూ రైతులు అపోహలు నమ్మి వివాదాలు పెట్టుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు, ఆంధ్రప్రదేశ్ మరిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య గార్లు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను అర్హత కలిగిన వారికి ఆన్లైన్ ద్వారా అవకాశం కల్పించి, పంట రుణాలకు అర్హత కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షుడు పూడి రోసిరెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి







దోర్నాల మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : ఆవులయ్య, పెద్ద దోర్నాలలో స్థానికఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన పెద్ద దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంబటి వీరారెడ్డి, జెడి లక్ష్మయ్య, సుధీర్, జాకీర్, మరియు దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) : : పెద్ద దోర్నాల లోని స్థానిక నటరాజ్ కూడలిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం పెద్ద దోర్నాల్లోని



సామాజిక ఆరోగ్య కేంద్రంలో బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, వల్లభనేని కాశయ్య, షేక్ మాబు, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, రఫీ, జనసేన మండల కన్వీనర్ కేతి మురళి, కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ఏఎంసీ చైర్మన్ యారవ




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి యువకులకు ఆదర్శంగా నిలిచిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# సింగరాయకొండలో నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహణ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మూలగుంటపాడు కేంద్రాలలో నవోదయ ప్రవేశ పరీక్షను శనివారం ఉదయం 10:45 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించారు.ఈ పరీక్షకు మొత్తం 486 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 262 మంది హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మూలగుంటపాడు పరీక్షా కేంద్రంలో డీఎస్ కేవీ ప్రసాద్ చీఫ్ సూపరింటెండెంట్గా వ్యవహరించగా, నవోదయ నుండి సిలఓ గా వర ప్రసాద్ ఉన్నారు. పరీక్ష నిర్వహణను ఎంఈఓ కే. శ్రీనివాసులు ఎంఈఓ రూట్ ఆఫీసర్ గా పర్యవేక్షించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ కేంద్రంలో టి.వి.టి. రవిచంద్ర చీఫ్ సూపరింటెండెంట్గా, నవోదయ నుండి చంద్రశేఖర్ రెడ్డి సిలఓగా విధులు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్ష నిర్వహించబడిందని, అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా పరీక్షను పూర్తి చేశారని సంబంధిత అధికారులు తెలిపారు.

# రక్తదానం చేసిన మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య,



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి యువకులకు ఆదర్శంగా నిలిచిన మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మోపాడు సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య, రాహుల్ యాదవ్, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం



అంచూరి వెంకటరెడ్డి ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని గోపాలపురం టిడిపి యువ నాయకులు అంచూరి వెంకటరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పామూరులోని శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణమండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన అంచూరి వెంకటరెడ్డి. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు స్థానిక నాయకులు అంచురిని అభినందించారు

## రక్తదానం చేసిన ఎన్టీఆర్ అభిమాని అద్దంకి నాగరాజు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి యువకులకు ఆదర్శంగా నిలిచిన ఎన్టీఆర్ అభిమాని, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వీరాభిమాని అద్దంకి నాగరాజు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు,మాజీ సర్పంచ్ డివి మనోహర్, మెంటా నరసింహారావు,మోపాడు సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, షేక్ కాజా రహమతుల్లా,అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య, రాహుల్ యాదవ్, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన బొల్లా దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన లెజెండ్ దివంగత బొల్లా మాల్యాద్రి చౌదరి కుమారుడు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు దంపతులు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, స్థానిక నాయకులు బొల్లా దంపతులను అభినందించారు

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన ఆర్యవైశ్య యువకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన ముప్పసాని గణేష్, తడికమల్ల హరి, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు ఆర్యవైశ్య యువకులను అభినందించారు

# బిజినెస్ ఇంటెలిజెన్స్ మరియు అనలిటిక్స్ కోర్స్ లో ఉపాధి అవకాశాలు





హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : : బిజినెస్ ఇంటెలిజెన్స్ మరియు అనలిటిక్స్ మన దేశంలో ఒక మంచి ఉద్యోగ అవకాశాలను అందిస్తోంది, ఎందుకంటే సంస్థలు డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడంపై ఎక్కువగా ఆధారపడతాయి. ఉద్యోగం పేరు : బిజినెస్ ఇంటెలిజెన్స్ విశ్లేషణ బాధ్యతలు : డేటా మోడల్ల రూపకల్పన, డ్యాష్‌బోర్డ్‌లను సృష్టించడం మరియు డేటా నుండి కార్యాచరణ అప్లికేషన్స్ ను రూపదించటం. ఈ రకమైన ఉద్యోగం ఐటీ ఆధారిత పరిశ్రమలు , ఈ-కామర్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, రిటైల్ లో వున్నాయి. ఈ సాఫ్ట్వేర్ నేర్చుకుంటే ఎక్కువ అవకాశాలు వున్నాయి . పవర్ బిజినెస్ ఇంటలిజెన్స్ , క్యూలిక్ వ్యూ వంటి సాఫ్ట్వేర్ నేర్చుకోవటం వల్ల ఈ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఎక్కువన్నాయి. ఉద్యోగం పేరు :డేటా విశ్లేషణబాధ్యతలు : డేటా క్లీనింగ్, విజువలైజేషన్ మరియు ఒక మంచి నిర్ణయం తీసుకోవడంలో సహాయపడే ట్రెండ్‌లను గుర్తించడం.ఎక్సెల్, పైథాన్, ఆర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ , ఎస్ క్యూ ఎల్ వంటి సాఫ్ట్వేర్ నేర్చుకోవటం వల్ల ఈ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఎక్కువన్నాయి. ఉద్యోగం పేరు : డేటా సైంటిస్ట్బాధ్యతలు : అధునాతన డేటా విశ్లేషణ, ప్రిడిక్టివ్ మోడలింగ్ మరియు ఎ ఐ మరియు ఎమ్ ఎల్ అమలు చేయటం మెషిన్ లెర్నింగ్, స్టాటిస్టికల్ అనాలిసిస్, బిగ్ డేటా హ్యాండ్లింగ్ వంటి అంశాలు మైక్రోసాఫ్ట్ పవర్ బి ఐ సాఫ్ట్వేర్ నేర్చుకోవటం ధ్వారా ఈ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఎక్కువన్నాయి. ఉద్యోగం పేరు : బిగ్ డేటా అనలిస్ట్అంతర్దృష్టులను కనుగొనడానికి పెద్ద డేటాసెట్‌లను నిర్వహించడం మరియు విశ్లేషించడం. హడూప్, స్పార్క్, నో ఎస్ క్యూ ఎల్ డేటాబేస్. ఆపరేషన్స్ అనలిస్ట్. ఉద్యోగం పేరు : డేటా విశ్లేషణ ద్వారా వ్యాపార ప్రక్రియలను ఆప్టిమైజ్ చేయడం. లాజిస్టిక్స్ మరియు కార్యకలాపాల నిర్వహణ. మార్కెట్ రీసెర్చ్ అనలిస్ట్ఉద్యోగం పేరు :మార్కెటింగ్ వ్యూహాలను అభివృద్ధి చేయడానికి మార్కెట్ ట్రెండ్‌లు మరియు వినియోగదారుల ప్రవర్తనను విశ్లేషించడం. ఎస్ పి ఎస్ ఎస్, గూగుల్ అనలిటిక్స్ .ఉద్యోగం పేరు : ఆర్థిక విశ్లేషకుడు డేటాను ఉపయోగించి ఆర్థిక ప్రణాళిక మరియు పెట్టుబడి నిర్ణయం తీసుకోవడం. దృష్టి: ప్రమాద అంచనా, బడ్జెట్ మరియు అంచనా.అధిక డిమాండ్ ఉన్న రంగాలు ఐటీ అండ్ టెక్నాలజీ లో టి సి ఎస్ , ఇన్ఫోసిస్, విప్రో, అసిసెంటూరే ఎక్సెమ్చర్ , ఐ బి ఎమ్ .ఇ-కామర్స్: ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో.ఫైనాన్స్ మరియు బ్యాంకింగ్: ఐ సి ఐ సి ఐ బ్యాంక్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, జె పి మోర్గాన్ చేజ్, ఎచ్ ఎస్ బి సిఆరోగ్య సంరక్షణ: ఎ ఐ ఐ ఎమ్ ఎస్ , అపోలో, ఫోర్టిస్.రిటైల్: రిలయన్స్ రిటైల్, షాపర్స్ స్టాప్, మైంత్రా.కన్సల్టింగ్ సంస్థలు: మెకిన్సే, డెలాయిట్, కె పి ఎమ్ జి , ఈ వై .స్టార్టప్‌లు: బహుముఖ బి ఐ నిపుణులకు అధిక డిమాండ్.జీతం అవకాశాలుప్రవేశ స్థాయి: ?4-8 లక్షల సంవత్సరానికి .మధ్య స్థాయి: ?8-15 లక్షల సంవత్సరానికి .సీనియర్ స్థాయి: ?15-30 లక్షల సంవత్సరానికి .విద్యా మార్గాలు వివిధ కోర్సెస్ చదవటం ధ్వారా మనము ఈ ఉద్యోగం సాధించవచ్చు . కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ లేదా సంబంధిత రంగాలలో డిగ్రీ, బి ఐ మరియు అనలిటిక్స్ లో ప్రత్యేక కోర్సులు పవర్ బి ఐ , టాబ్లు లేదా గూగుల్ డేటా అనలిటిక్స్ వంటి సర్టిఫికెట్ కోర్సెస్. భారతదేశం యొక్క పెరుగుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు డేటా ఆధారిత వ్యూహాలకు ప్రాధాన్యత బి ఐ మరియు అనలిటిక్స్ ను అభివృద్ధి చెందుతున్న కెరీర్ ఎంపికగా మార్చింది అనటం లో ఎటువంటి సందేహంలేదు . వ్యాసకర్త : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, సిబిఐటి , హైదరాబాద్.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన నీరు కట్టు నాయబ్ రసూల్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి



పలువురికి ఆదర్శంగా నిలిచిన సీనియర్ రాజకీయ నాయకులు నీరు కట్టు నాయబ్ రసూల్. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు నీరు కట్టును అభినందించారు

## మానవత్వం చాటుకున్న ఆకుపాటి అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీధికి చెందిన పత్తి అంకయ్య నోటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలుసుకొని స్వర్గీయ ఎన్.టి.రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి పత్తి అంకయ్య కు అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం 5116 అందజేసిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు,డాక్టర్ ఆకుపాటి వెంకటేష్.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఇన్చార్జిగా దద్దాల నారాయణ యాదవ్ ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో అభినందన కార్యక్రమం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : కనిగిరి వైసీపీ ఇన్చార్జిగా దద్దాల నారాయణ యాదవ్ ను వైసిపి అధిష్టానం ప్రకటించి నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసరు ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి పార్టీ అధిష్టానం నియమించిన దద్దాల నారాయణ యాదవ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకుంటున్నారని అన్నారు అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనిగిరి నియోజకవర్గం లో బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ మూడుసార్లు వారికి అవకాశం ఇచ్చిన వారిదని అన్నారు అలానే సేవా భావం కలిగిన వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్ కు పార్టీ అధిష్టానం 2024లో అవకాశం కల్పించిందని అన్నారు స్వల్ప మెజారిటీతో ఓడిపోయినప్పటికీ నిరంతరం ఆయన ప్రజల్లో ఉంటున్నారని అన్నారు అనంతరం రాష్ట్ర మహిళా నాయకురాలు తమ్మినేని సుజాత మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే మంచి మనసున్న వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్ కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించిందని వారి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని అన్నారు అనంతరం పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో ప్రతీ కార్యకర్తను నాయకున్ని కలుపుకొని పోతూ పార్టీ కార్యక్రమాలు దద్దాల నారాయణ యాదవ్ అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు వారి నాయకత్వంలో అందరం 2029లో పార్టీని గెలిపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పీసి పల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,నియోజకవర్గ సాంస్కృతిక విభాగం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,జిల్లా వాలంటీర్ల సంఘం అధ్యక్షులు రసూల్, ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చింతగుంట్ల కిషోర్, హనుమంతునిపాడు మండలం నాయకులు ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ఇండ్ల శ్రీకాంత్,మహిళా నాయకులు నాగమణి, నాగూర్ బి, భారతి,షకీలా బేగం, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన గయాజ్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు వైసీపీ నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : వైసిపి యువ నాయకులు షేక్ గయాజ్ జన్మదిన వేడుకలు గయాజ్ క్యాంపు కార్యాలయం నందు స్నేహితులు బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, వైసీపీ నాయకులు, బంధువులు మిత్రులు గయాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గయాజ్ మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సోషల్ మీడియా ద్వారా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు

## స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వెనుక మతలబు ఏంటి: అమర్నాథ్



విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైఎస్ జగన్ వ్యతిరేకమే అని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. వైఎస్సార్‌సీపీ వల్లే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు అండగా వైఎ?స్సార్‌సీపీ నిలబడిందని అమర్నథ్ తెలిపారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'వెంటిలేటర్ మీద ఉన్న స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ కేవలం ఆక్సిజన్‌లా పని చేస్తుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మొదటి నుంచి వైఎస్ జగన్ వ్యతిరేకం. వైఎస్సార్‌సీపీ వలనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఈ మాట స్వయంగా కేంద్ర మంత్రి కుమార్ స్వామి చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ వ్యతిరేకించింది అని మంత్రి చెప్పారు. కార్మికులకు అండగా వైఎస్సార్‌సీపీ నిలబడింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాము. రూ.11,400కోట్ల ప్యాకేజీలో గతంలో ఇచ్చిన 1500 కోట్లు మినహాయించి మిగిలిన రూ.9800కోట్లు ఇస్తున్నారని మాకు సమాచారం ఉంది. ప్రధాని మోదీ సభలో ఎందుకు ప్యాకేజీ ప్రకటించలేదు. మీ ప్యాకేజీ వెనుక మతలబు ఏంటి?. స్టీల్ ప్లాంట్ అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉంది. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలని ఉద్దేశ్యం ఉంటే ప్రైవేటీకరణ జరగదని ఎందుకు చెప్పలేదు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఎందుకు వెనక్కి తీసుకోలేదు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ అప్పులకే సరిపోతుంది. ప్లాంట్‌లో వీఆర్ఎస్‌ను ఎందుకు తీసుకువచ్చారు. 25వేల మందితో నడవాల్సిన ప్లాంట్ 10 వేల మందితో నడుస్తుంది. ఇంకా ఉద్యోగులను తొలగిస్తే ప్లాంట్ ఎలా నడుస్తుంది. స్టీల్ ప్లాంట్ ఎంతో సెంటిమెంట్‌తో ఏర్పడింది. 55వేల కోట్లు పన్నుల రూపంలో కట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ముందు నాలుగు డిమాండ్స్ పెడుతున్నాం. స్టీల్ ప్లాంట్‌కు ట్యాక్స్ హాలీడే ఇవ్వాలి. ప్లాంట్‌ను సేయిల్‌లో విలీనం చెయ్యాలి. సొంతంగా గనులు కేటాయించాలి. 200ఏళ్లకు సరిపడే గనులు కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. రాష్ట్రపతి పేరు మీద ఉన్న స్టీల్ ప్లాంట్ భూములు స్టీల్ ప్లాంట్ పేరు మీద మార్చాలి. కూటమి పాలన వచ్చిన తర్వాత కార్మికులకు జీతాలు ఇవ్వలేదు. ఉద్యోగులను తొలగించారు. అలెవెన్స్ కూడా ఇవ్వలేదు. పీఎఫ్ డబ్బులు వాడేశారు. ఇన్నీ చేసి.. ఎందుకు కూటమి నేతలు సంబురాలు చేసుకున్నారో అర్థం కాలేదు. గతంలో కూడా అనేక ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీలు అందించాయి' అంటూ కామెంట్స్ చేశారు.

### నాపై సోషల్ మీడియాలో వేధింపులు..

## బాబుకు బాధ్యత లేదా



హైదరాబాద్: సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా చంద్రబాబు అని ప్రశ్నించారు నందమూరి లక్ష్మీపార్వతి. మీరు అనుకున్నా.. అనుకోకున్నా మీ అత్తగారిని కదా చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. అలాగే, ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా తాను బ్రతుకుతున్నట్టు తెలిపారు. నేడు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు నందమూరి లక్ష్మీపార్వతి. ఇదే సమయంలో ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ..'29 ఏళ్లుగా ఎన్టీఆర్‌కు దూరమై మనోవేదనకు గురవుతున్నాను. నా ఫోన్ నెంబర్‌ను ఎవరో టీడీపీ వాళ్లు సోషల్ మీడియాలో పెట్టారు. నిన్నటి నుంచి వరుసగా వెయ్యికిపైగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. మీరు అనుకున్నా.. అనుకోకున్నా మీ అత్తగారిని కదా చంద్రబాబు. ఇలాంటి అవమానం నాకు జరుగుతుంటే మీరు చూస్తూ ఉంటారా?. ఇన్నేళ్లు డబ్బులు ఉన్నా లేకున్నా ఎవరినీ చేయిచాచి అడగలేదు. ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నాను. నామీద ఎందుకు మీకు కక్ష.. నేనేం తప్పు చేశాను. ఎన్టీఆర్ పేరుతో మీరంతా లక్షల కోట్లు సంపాదించారు. అలాగే పెద్దాయన్న సాగనంపారు. నాపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా చంద్రబాబు' అని ప్రశ్నించారు.

## మంత్రి కొండా సురేఖ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం



మెదక్ జిల్లా: మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారంలో మంత్రి కొండా సురేఖ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. చెక్కుల పంపిణీ వేదికపైకి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి రావడంతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో వివాదం నెలకొంది. ఇరు పార్టీల మధ్య తోపులాట జరిగింది. పెద్ద ఎత్తున నినాదాలు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ కార్యక్రమంలో చిల్లర రాజకీయాలు చేయడానికి సిగ్గు ఉండాలి అంటూ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు.

ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలి

మరోవైపు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవాలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తన తీరు మార్చుకోవాలని నార్సింగి కాంగ్రెస్ మండల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, యాదగిరియాదవ్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సీసీరోడ్ల పనులు ప్రారంభించడానికి వచ్చే ఎమ్మెల్యే ఎవరికి సమాచారం ఇవ్వకుండా రావడంపై మండిపడ్డారు.

మెదక్ జిల్లా వడియారంలో మంత్రి పర్యటనలో ప్రోటోకాల్ వివాదం

గత ఏడాది ప్రారంభించిన నర్సంపల్లి జీపీ భవనం తిరిగి ప్రారంభించడం ఎందుకని ప్రశ్నించారు. శిలాపలకపై ఇన్‌చార్జి మంత్రి పేరు పెట్టకపోవడం ఎంటని ప్రశ్నించారు. ప్రభుత్వం నియమించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వరా అని వాపోయారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాజీ ప్రతినిధులను వెంట బెట్టుకోని ప్రారంకోత్సవాల చేస్తే చూస్తూ ఉరుకునేదిలేదని తెలిపారు.

## బాబు, పవన్.. తిరుమలలో ఏం జరుగుతోంది: భూమన



తిరుపతి: తిరుమల విషయంలో గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కూటమి సర్కార్ అధికారంలో ఉండగా జరుగుతున్న దేమిటి? అంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. తిరుమలలో విజిలెన్స్ నిఘా పూర్తిగా వైఫల్యం చెందిందన్న భూమన.. చంద్రబాబు పాలనలో మద్యం, మాంసం తిరుమలలో పట్టుబడు తున్నాయని దుయ్యబట్టారు. "శ్రీవారి ఆలయానికి సమీపంలో గుడ్డు బిర్యాని పట్టుబడిందంటే.. టీటీడీ వైఫల్యం మరోసారి బట్టబయలైంది. మారణాయుధాలలతో వచ్చిన పట్టించుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఎల్లో మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేశారు. టీడీపీ నాయకులు సేవలో టీటీడీ చైర్మన్ పని చేస్తున్నారు, భక్తులను పట్టించుకోవడం లేదు...తిరుమల కొండపై ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తూ 4సార్లు పట్టు బడ్డారు. 40 సార్లు పట్టుబడకుండా తప్పించుకు తిరిగి ఉంటారు. లడ్డూ ప్రసాదం విషయంలో మాపై నింద మోపారు. మాపై నేరారోపణలు చేశారు. సనాతన హిందూ ధర్మం కోసం పీఠాధిపతులు, హిందుత్వ సంఘాలు.. పవన్ కల్యాణ్, చంద్రబాబును ప్రశ్నించాలని కోరుతున్నామని భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

# ఉద్యోగులకు తీపి కబురు



ఏడాదిగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఎనిమిదో వేతన సంఘం సాకారం కాబోతోంది. ఆ సంఘం రూపురేఖలూ, దాని గడువు, మార్గదర్శకాలు వగైరా వివరాలు ఇంకా తెలియాల్సేవున్నా తమ జీతభత్యాలు పెరగబోతున్నాయన్న కబురు సహజంగానే ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. కేంద్ర వేతన సంఘం సిఫార్సులకు కొంచెం అటూ ఇటూగా రాష్ట్రాల్లో వేతన సవరణ సంఘాలు కూడా సిఫార్సులు చేస్తాయి గనుక రాష్ట్రప్రభుత్వాల సిబ్బందికి సైతం ఇది సంతోషించే సందర్భమే. పదేళ్లకోసారి నియమించే వేతన సంఘాల గురించిన ప్రకటన లెప్పుడూ లోక్‌సభ ఎన్నికల ముందు వెలువడటం రివాజు. అందుకే నిరుడంతా ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఎట్టకేలకు ఇన్నాళ్లకు ప్రకటన వెలువడింది. మరో మూడు వారాల్లోఅసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న ఢిల్లీలో గణనీయంగావున్న కేంద్ర సిబ్బంది ఓటుబ్యాంకునుదృష్టిలో ఉంచుకునే తాజా ప్రకటన వెలువడిందన్న విమర్శలు లేకపోలేదు. మన దేశంలో ప్రభుత్వో ద్యోగులు సంఘటిత శక్తి, పటిష్ఠమైన ఓటుబ్యాంకు కూడా! కనుక వారిని నిరాశపరచాలని ఏ ప్రభు త్వమూ చూడదు. ఇందుకు ఒకే మినహాయింపు వుంది. 2003లో కేంద్రంలో వాజపేయి నేతృత్వంలోని అప్పటి ఎన్డీయే సర్కారు వేతన సంఘం డిమాండ్‌ను తిరస్కరించింది. అటు తర్వాత వచ్చిన యూపీఏ ప్రభుత్వం 2005లో వేతన సంఘం ఏర్పాటు చేసి, ఆ మరుసటి ఏడాది జనవరి 1 నుంచి దాని సిఫార్సులు అమలుచేయటం మొదలుపెట్టింది. అంతేకాదు... 2013లో ఏడో వేతన సంఘం ఏర్పాటును ప్రకటించింది. దేశంలో రక్షణ, రైల్వే విభాగాల సిబ్బందిని కూడా కలుపుకొంటే 49 లక్షల మందికి పైగా కేంద్రప్రభుత్వోద్యోగులున్నారు. వీరుగాక పింఛన్ అందుకునే 65 లక్షల మంది రిటైర్డ్ సిబ్బంది ఉన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాలనూ, ప్రభుత్వరంగ సిబ్బందికి ఇచ్చే బోనస్‌నూ వేతన సంఘం సిఫార్సు చేస్తుంది. అలాగే పింఛన్‌దార్లకు నెలనెలా చెల్లించాల్సిన మొత్తం, కరువుభత్యం కూడా నిర్ణయిస్తుంది. అది చేసే సిఫార్సులను యథాతథంగా ఆమోదించటం లేదా ఉద్యోగుల కోర్కె మేరకు దాన్ని మరింత పెంచటం, తనకున్న వనరులను దృష్టిలో ఉంచుకుని ఆ సిఫార్సులకు కోతపెట్టడం కేంద్రం చేసే పని. కేంద్రంలోనైనా, రాష్ట్రాల్లోనైనా రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య రానురాను తగ్గిపోతోంది.కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవటం, తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకోవటంగతంతో పోలిస్తే పెరిగింది. ఏతావాతా, రిటైరవుతున్న సిబ్బంది స్థానంలో కొత్త రిక్రూట్‌మెంట్లు బాగా తగ్గాయి. ఆరో వేతన సంఘం ఏర్పాటు సమయానికి దేశంలో 55 లక్షలమంది కేంద్రసిబ్బంది ఉన్నారని అంచనా వేశారు. ఇప్పుడు నిండా 50 లక్షల మంది కూడా లేరు. మరో మాటలో %-% సర్వీసులో ఉన్న సిబ్బంది కన్నా పింఛన్‌దార్లే ఎక్కువున్నారు. దాదాపు అన్ని ప్రభుత్వ విభాగాల్లో సంపూర్ణంగా కంప్యూటరీకరణ జరగటంతోపాటు ఇంటర్నెట్ అందుబాటులోకొచ్చింది కనుక ముపటితో పోలిస్తే ఎక్కువమంది సిబ్బంది అవసరం ఉండకపోవచ్చన్న వాదనలో నిజముంది. కానీ మనతో పోలిస్తే అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలో ప్రతి లక్షమంది పౌరులకూ దాదాపు ఏడువేల మంది ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. మన దేశంలో అది 1,500 మించదు. అమెరికాలో తమ ఏలుబడి మొదలయ్యాక ప్రభుత్వ సిబ్బంది సంఖ్యలో భారీగా కోత పెడతామని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డోనాల్డ్ ట్రంప్ బాహాటంగానే చెప్పారు. ఫలితాలొచ్చిన వారం రోజు ల్లోపునే ప్రభుత్వ సామర్థ్య విభాగం పేరిట వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్‌లతో ఆయన ఒక కమిటీని కూడా నియమించారు. తాము విడివిడిగా ఉరిశిక్షలు వేయబోమని, ఒకేసారి ఊచకోతఉంటుందని వివేక్ రామస్వామి చమత్కరించారు కూడా! కనుక అక్కడ కూడా ప్రభుత్వ సిబ్బంది తగ్గుతారు. చాలా యూరప్ దేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లలో కోతపెట్టే ప్రయత్నాలు చేయటం, దాన్ని ఉద్యోగులు ప్రతిఘటించటం కనబడుతూనే ఉంది. ప్రభుత్వ పథకాలను ప్రజానీకానికి చేర్చటంలో ప్రభుత్వ సిబ్బంది పాత్ర కీలకమైనది. గతంతో పోలిస్తే కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చి ఉండొచ్చుగానీ అందుకు తగ్గట్టే సూక్ష్మస్థాయివివరాల సేకరణ పెరిగింది గనుకా, రిటైరవుతున్నవారి స్థానంలో కొత్త నియామకాలు లేవు గనుకా వారి పని భారం పెరిగింది. పని మీద శ్రద్ధలేనివారూ, అవినీతికి పాల్పడేవారూ అన్నిచోట్లాఉంటారు. వారి వల్ల సహజంగానే అందరికీ చెడ్డపేరు వస్తుంది. ప్రభుత్వోద్యోగులపైనా అలాంటి నింద ఉంది. ఉద్యోగ భద్రత వరకూ చూస్తే ప్రైవేటు రంగంలో కన్నా ప్రభుత్వరంగంలో అది ఎక్కువ. ఒకసారంటూ ప్రభుత్వ ఉద్యోగం వస్తే చీకూచింతా ఉండబోదని అనుకుంటారు గనుకేఅందుకోసం చాలామంది అర్రులు చాస్తారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో విఫలమవుతున్నందున వేతనాలు పెంచాలన్న ప్రభుత్వ సిబ్బంది డిమాండ్‌కు ప్రభుత్వాలు తలొగ్గక తప్పడం లేదు. కొన్ని లోటుపాట్లున్నా ప్రభుత్వోద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వాలు శ్రద్ధ పెడుతున్నాయి. నిర్ణీత కాలంలో జీతభత్యాలు పెంచుతున్నాయి. కానీ వారితో పోలిస్తే ఎంతో ఎక్కువున్న ప్రైవేటురంగ సిబ్బందినీ, రెక్కాడితే గానీ డొక్కాడని అసంఘటిత రంగ కార్మికులనూ, వారి సంక్షేమాన్నీ విస్మరిస్తున్నాయి. పాశ్చాత్యదేశాల్లో ఇంత చేటు అసమానతలుండవు. ప్రభుత్వ సిబ్బందిలో జవాబుదారీతనాన్నిఆశించే పాలకులు ఈ రంగాల పట్ల తాము ఎలా వ్యవహరిస్తున్నామో ఆలోచించుకోవాలి. ఈ అసమానతల్ని తగ్గించే ప్రయత్నం చేయాలి.

## పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

## ఢిల్లీ మరోసారి ఆప్‌కు దక్కేనా!



నాలుగోసారి ఢిల్లీ ఎన్నికల బరిలో దిగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోమారు సీఎం కుర్చీపై కన్నేశారు. పదకొండేండ్ల క్రితం 2013లో తొలిసారి పోటీ చేసి మెజారిటీ రాకున్నా ఆయన సీఎం అయ్యారు. అయితే, 48 రోజులు మాత్రమే అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత వరుసగా 2015, 2020 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించారు. అయితే, ఈసారి మాత్రం బీజేపీ రూపంలో ఆయనకు పెనుసవాలు ఎదురుకాబోతున్నది. ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకొని పెట్టుకున్నది. 1998 డిసెంబర్‌లో ఓడిన తర్వాత బీజేపీ ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి రాలేకపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తున్నా ఢిల్లీ సీఎం పీఠం మాత్రం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మారింది. ఈ నేపథ్యంలో ఈసారి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నది. 'ఆప్' ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తున్నది. ఇక, 1998–2013 మధ్య 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క సీటూ గెలువలేక పోయింది. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధిస్తున్న 'ఆప్'కు పార్లమెంటు ఎన్నికలు మాత్రం కొరుకుడుపడటం లేదు. ఏడు స్థానాల్లో ఒక్కటంటే ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక చతికిలపడుతున్నది. గత ఎన్నికల్లో విజయం సాధించిన కేజ్రీవాల్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూ వస్తున్నది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీలో అంతంత మాత్రంగానే ఉండే అధికారాలను కూడా అడ్డుకుంటున్నది. తనకు అనుకూలమైన లెఫ్టినెంట్ గవర్నర్లను నియమించుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది. 'ఆప్'లో నంబర్ టూగా పరిగణించే ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అవినీతి కేసులో నెలలపాటు నిర్బంధించింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్ట్ అయిన ఆయన 5 నెలలపాటు జైలులో గడిపారు. బెయిలుపై బయటకు వచ్చాక సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి క్యాబినెట్‌లో కీలక సభ్యురాలు అతిశీ మార్లెనాకు ప్రభుత్వ పగ్గాలు అప్పగించారు. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థురాలు, విధేయురాలైన మంత్రిగా పనిచేసిన ఆమె నేతృత్వంలోని 'ఆప్' సర్కారు పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త వాటిని ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనది 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన'. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతినెల రూ. 1000 చొప్పున అందిస్తారు. కాంగ్రెస్, బీజేపీ కూడా ఇలాంటి నగదు బదిలీ పథకాలనే పోటాపోటీగా ప్రకటించాయి. ప్రజా సంక్షేమ పథకాలతోపాటు విద్య, వైద్య రంగాల్లో పేద, దిగువ మధ్య తరగతి ప్రజలకు చేసిన మేలు కారణంగా ఈ ఎన్నికల్లో సైతం విజయంపై 'ఆప్' ధీమాగా ఉన్నది. అయితే, రాజకీయ పండితులు మాత్రం ఈ అసెంబ్లీ ఎన్నికలు పాలకపక్షమైన 'ఆప్'కు అత్యంత కఠిన పరీక్షగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు. 'ఆప్' అగ్రనేతల్లో చాలామంది నిన్నమొన్నటి వరకు వివిధ అవినీతి కేసుల్లో నిర్బంధంలో ఉన్నారు. అయినా, కేజ్రీవాల్ దూకుడు, పోరాట పటిమతో ఎన్నికల ప్రచారంలో జాతీయపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ కన్నా చాలా ముందున్నట్టు కనిపిస్తున్నది. ఇప్పటికే అన్ని సీట్లకూ ఆప్ తమ అభ్యర్థులను ప్రకటించింది. 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. గతంలో 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్నా దేశంలోని మిగతా ప్రాంతాల్లో మాదిరిగానే హస్తినలో కూడా జనం మద్దతును కాంగ్రెస్ కోల్పోయింది. గత పదేండ్లుగా ఢిల్లీ అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని ఈ జాతీయపక్షం గతమెంతో ఘనమనే భ్రమల నుంచి ఇంకా బయటపడటం లేదు. ఒంటరి పోరుకు భయపడుతున్న ఈ పార్టీ చివరి క్షణంలోనైనా 'ఆప్'తో పొత్తు కుదరకపోతుందా అనే ఆశతో కాలం గడుపుతున్నది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో ఆప్-కాంగ్రెస్ పొత్తు మంచి ఫలితాలు ఇవ్వకపోగా 'ఆప్'కు నష్టదాయకంగా మార్చింది. పొరుగున్న ఉన్న హరియాణాలో మాదిరిగానే ఆప్, కాంగ్రెస్ మధ్య ఢిల్లీలో పొత్తు ఉండదని కేజ్రీవాల్ ఇది వరకే ప్రకటించారు. ఈడీ, సీబీఐలను 'ఆప్' నేతలపై ఆయుధాలుగా వాడిన బీజేపీ విషయానికి వస్తే కేజ్రీవాల్ మళ్లీ అధికారంలోకి రాకుండా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. ఒకవేళ 'ఆప్' గతంలో మాదిరిగా భారీ మెజారిటీతో గెలిచినా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి న్యాయపరమైన చిక్కులున్నాయా? లేవా? అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాస్త కోలుకుందనుకున్న కాంగ్రెస్ ఇటీవలి హరియాణా, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కారణంగా ఢిల్లీ రేసులో అసలు ఉందా? అనే అనుమానం వస్తున్నది. 'ఫిర్ లాయేంగే కేజ్రీవాల్' (కేజ్రీవాల్‌ను మళ్లీ గద్దెనెక్కిద్దాం) అనే ఆమ్ ఆద్మీ పార్టీ నినాదానికి, 'బదల్ కే రహేంగే' (పాలకపక్షాన్ని మార్చేద్దాం) అనే బీజేపీ పిలుపు మధ్య జరుగుతున్న ప్రజా సమరంలో గెలుపు ఎవరిదో వచ్చే ఫిబ్రవరి 8న జరిగే ఓట్ల లెక్కింపుతో తేలిపోతుంది.